సాక్షి
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు
ఆదివారం । 23 । జూన్ । 2024



10.040 టీఎంసీల నీరు నిల్వ

సోమశిల : సోమశిల జలాశయంలో శనివారానికి 10.040 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఎగువ ప్రాంతాల నుంచి 929 క్యూసెక్కుల వరద ప్రవాహం వచ్చి చేరుతోంది.



బంగారం ధరలు

24 క్యారెట్లు (10 గ్రా)	రూ.73,970
22 క్యారెట్లు ఆర్నమెంట్ (1 గ్రా)	రూ.6,625
3 శాతం జీఎస్టీతో	రూ.6,824
నవర (8 గ్రా)	రూ.54,592



కూల్చివేతకు టీడీపీ కుట్ర

నెల్లూరు నగరంలో నిర్మాణంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయాన్ని కూల్చేందుకు టీడీపీ కుట్ర చేసింది. టౌన్‌ప్లానింగ్ అధికారులను పురమాయించింది. 8లో

న్యూస్‌రీల్

డీకేడబ్ల్యూకు యూనివర్సిటీ చాంపియన్‌షిప్



వీసీ సుందరవల్లి నుంచి వర్సిటీ చాంపియన్‌షిప్‌ను అందుకున్న దృశ్యం

నెల్లూరు (టౌన్): యూనివర్సిటీ స్థాయిలో జరిగిన క్రీడా పోటీల్లో చాంపియన్‌షిప్‌ను డీకేడబ్ల్యూ డిగ్రీ కళాశాల క్రీడాకారులు కైవసం చేసుకున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ గిరి తెలిపారు. శనివారం డీకేడబ్ల్యూ డిగ్రీ కళాశాలలో వర్సిటీ చాంపియన్‌షిప్‌ను సాధించిన క్రీడాకారులను అభినందించారు. ఆయన మాట్లాడుతూ చాంపియన్‌షిప్‌తో పాటు వీసీ సుందరవల్లి చేతుల మీదుగా రూ.50 వేలు క్యాష్ ప్రైజ్‌ను ఫిజికల్ డైరెక్టర్ విజయకళ అందుకున్నట్లు చెప్పారు. వ్యక్తిగత చాంపియన్‌షిప్‌ను విద్యార్థి సుప్రియ రూ.5 వేలు, అనూహ్య, సుప్రియ ఒక్కొక్కరు రూ.3 వేలు మెరిట్ స్కాలర్‌షిప్‌ను అందుకున్నారన్నారు.

జిల్లాకు పొద్దు తిరుగుడు విత్తనాలు 700 మినీ కిట్స్

నెల్లూరు (సెంట్రల్): జిల్లాకు 700 పొద్దు తిరుగుడు విత్తనాల మినీ కిట్స్ వచ్చాయని వ్యవసాయశాఖ జిల్లా అధికారి సత్యవాణి తెలిపారు. నెల్లూరులోని ఆమె కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సన్‌ఫ్లవర్ మినీ కిట్స్ రైతులకు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఒక్కో కిట్‌లో 2 కేజీల విత్తనాలు ఉంటాయన్నారు. ఇప్పటికే పలు మండలాలకు ఈ కిట్స్‌ను పంపిణీ చేశామన్నారు. సన్‌ఫ్లవర్ విత్తనాలు కావాల్సిన రైతులు మండల వ్యవసాయశాఖ అధికారులను లేదా నెల్లూరులోని జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయంలో సంప్రదించవచ్చని సూచించారు. ఒక్కో రైతుకు ఒక్కో కిట్ మాత్రమే ఇస్తామన్నారు. రైతులు వినియోగించుకోవాలని సూచించారు.

520 పొగాకు సూర బేళ్ల విక్రయం

మర్రిపాడు: మండలంలోని డీసీపల్లి పొగాకు బోర్డు వేలం కేంద్రంలో శనివారం 520 పొగాకు సూర బేళ్లను విక్రయించినట్లు వేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. వేలానికి 527 బేళ్లు రాగా వాటిలో 520 విక్రయించామని, మిగిలినవి వివిధ కారణాలతో తిరస్కరించినట్లు తెలిపారు. వేలంలో 64,235 కిలోల పొగాకును విక్రయించగా రూ.62,31,627 వ్యాపారం జరిగింది. వేలంలో 6 కంపెనీలకు చెందిన వ్యాపార ప్రతినిధులు పాల్గొన్నారు.

26న పండుగుల్ల పొగాకు వేలం

మర్రిపాడు: డీసీపల్లి పొగాకు వేలం కేంద్రంలో ఈ నెల 26న పండుగుల్ల పొగాకు అమ్మకాలకు నిర్ణయించినట్లు వేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. రైతుల వద్దనున్న పండుగుల్లను 25వ తేదీ సాయంత్రం వేలం కేంద్రానికి తీసుకురావాలని 26వ తేదీ ఒక్క రోజే పొగాకు పండుగుల్ల విక్రయించేందుకు అనుమతి ఉందని తెలిపారు.

29న జెడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు

నెల్లూరు (పొగతోట): జిల్లా పరిషత్ స్థాయీ సంఘాల సమావేశాలు ఈ నెల 29వ తేదీ ఉదయం 10.30 గంటల నుంచి జెడ్పీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు జెడ్పీ సీఈఓ కె.కన్నమనాయుడు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశాలకు ఆయా శాఖల అధికారులు, జెడ్పీటీసీ సభ్యులు హాజరుకావాలని కోరారు.

ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక

నెల్లూరు (దర్గామిట్ట): ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ ఎం.హరినారాయణన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 24వ తేదీ సోమవారం నుంచి ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి నెల్లూరు కలెక్టరేట్‌లో తిక్కన ప్రాంగణంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తామని చెప్పారు. ఆయా శాఖల అధికారులందరూ తమ పరిధిలోని అర్జీలను మీ కోసం వెబ్‌సైట్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు.

ఎందాకైనా సిద్ధం

- కార్యకర్తలకు తోడుగా ఉంటామని భరోసా
- జిల్లా పార్టీ కార్యాలయంలో ప్రత్యేక టీం, లీగల్ సెల్ ఏర్పాటు
- ఎవరూ భయపడొద్దు. నష్టం వచ్చినా, కష్టం కలిగినా నేను ఆదుకుంటా
- కార్యకర్తల సంక్షేమం కోసం ప్రత్యేక నిధిని ఏర్పాటు చేస్తాం
- ప్రైవేట్ కేసులు వేసేందుకు కూడా వెనుకాడబోం
- మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి, పార్టీ నేతలు

టీడీపీ సాగిస్తున్న దమనకాండ, విధ్వంసాల నేపథ్యంలో జిల్లాలోని ప్రతి వైఎస్సార్‌సీపీ కార్యకర్తకు అండగా నిలబడి ప్రత్యర్థులతో పోరాడేందుకు తాను ఎందాకైనా సిద్ధంగా ఉన్నానని మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి చెప్పారు. నగరంలోని మినీబైపాస్‌రోడ్డులో ఉన్న ఆదాల కార్యాలయంలో శనివారం నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డి, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, మేకపాటి విక్రమ్‌రెడ్డి, ఉదయగిరి, నెల్లూరు సిటీ సమన్వయకర్తలు మేకపాటి రాజగోపాల్ రెడ్డి, మహమ్మద్ ఖలీల్ అహ్మద్‌తో కలిసి జిల్లాలోని వైఎస్సార్‌సీపీ శ్రేణులకు భరోసా కల్పించారు. –నెల్లూరు సిటీ



పార్టీ కార్యకర్తలు, నేతలు, సానుభూతిపరుల సమావేశంలో మాట్లాడుతున్న ఆదాల ప్రభాకర్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు

ఇలాంటి నీచ రాజకీయాలు సరికాదు: ఆదాల

తన రాజకీయ జీవితంలో ఏ నాడు కూడా ఇలాంటి నీచ రాజకీయాలు, విష సంస్కృతిని చూడలేదని మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. తాను ఎవరికి ఎటువంటి చిన్న హాని కూడా తలపెట్టలేదని, కుటుంబ విలువల తెలిసిన వ్యక్తిని, మరొక కుటుంబాన్ని ఇబ్బంది పెట్టే కార్యక్రమాన్ని ఏనాడు చేయలేదన్నారు. ఎన్నికల అనంతరం కూడా దురుద్దేశంతో తన పైన బురద చల్లాలని, కొందరి వ్యాపారాల పైన దెబ్బ కొట్టి తనను తిట్టించే దుష్ట సంస్కృతి మంచిది కాదని చెప్పారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని ఏ కార్యకర్తకు నష్టం వచ్చిన, కష్టం వచ్చినా అన్ని విధాలా ఆదుకునేందుకు తాను సిద్ధంగా ఉన్నానని, కార్యకర్తలకు అన్ని వేళల అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. కార్యకర్తల సంక్షేమానికి పార్టీ నేతందరం కలిసి ప్రత్యేక నిధి ఏర్పాటు చేస్తామన్నారు. కార్యకర్తలను ఆదుకునేందుకు జిల్లా పార్టీ కార్యాలయంలో ప్రత్యేక బృందంతో పాటు, ప్రత్యేక లీగల్ సెల్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా అవసరమైతే ప్రైవేట్ కేసులు వేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

కలిసి కట్టుగా దౌర్జన్యాలను అడ్డుకుంటాం:

–మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



జిల్లాలో టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీ ఆస్తులు, ఇళ్లను కూల్చివేయమంటే అధికారులు తూచా తప్పకుండా చేస్తున్నారని, వారి దౌర్జన్యాలను అడ్డుకునేందుకు జిల్లాలోని వైఎస్సార్‌సీపీ నేతలందరం కలిసి కట్టుగా పోరాడుతామని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి చెప్పారు. కార్యకర్తలను ఆదుకునే విషయంలో నెల్లూరు జిల్లా నుంచే ప్రారంభిద్దామన్నారు. పార్టీ కార్యాలయం నుంచి సమస్యలు పరిష్కారం చేస్తామన్నారు. అడ్వొకేట్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. అధికారం మళ్లీ రాదన్నట్టు టీడీపీ నాయకులు వ్యవహరిస్తున్నారన్నారు. మేమందరం నియోజకవర్గం నాదీ, నీది అని కాకుండా రానున్న ఐదేళ్లు కార్యకర్తలకు అండగా, వాచ్‌మెన్ డ్యూటీ చేస్తామన్నారు. 2029లో జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. టీడీపీ వాళ్లకు కైపు ఎక్కువైంది. కొంచెం కొంచెం దిగిన తర్వాత నొప్పులు బయటపడుతాయన్నారు. కార్యకర్తలు ఎవరూ భయపడి ఊర్లు వదలడం వంటివి చేస్తే టీడీపీ వాళ్లు మరింతగా రెచ్చిపోతారన్నారు. మన ఆస్తులను కూల్చి వేసి వాళ్లు ఎంత పెద్ద భవనం నిర్మించినా దానిని కూల్చి వేసి న్యాయం చేస్తామన్నారు. అన్ని నియోజకవర్గాల్లో కూడా కార్యకర్తలతో ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేసి ధైర్యం కల్పిస్తామన్నారు.

రెండు..మూడు నెలల్లోనే ప్రజలే తిరగబడుతారు

– మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి



టీడీపీ సాగిస్తున్న అరాచకపాలనను ప్రజలు గమనిస్తున్నారని, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఇలాంటి పాలన సాగిస్తే రెండు...మూడు నెలల్లోనే ప్రజలే తిరగబడి ఆ పార్టీకి బుద్ధి చెబుతారని మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తారని, వారికి అండగా ఉండాలని ఆదాల ప్రభాకర్‌రెడ్డి అన్న పది రోజుల ముందే చెప్పారన్నారు. కార్యకర్తలకు కొంచెం కష్టం వచ్చినా మేము అండగా ఉంటామన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఎవరికీ నష్టం చేసిన వ్యక్తి కాదన్నారు. ఫలితాలు ఈ విధంగా రావడం బాధాకరమన్నారు.

వడ్డీతో సహా చెల్లిద్దాం :

– మేకపాటి రాజగోపాల్‌రెడ్డి



వైఎస్సార్‌సీపీ ఓడిపోయిందని ఎవరూ అధైర్య పడొద్దన్నారు. ఓటమి శాశ్వతం కాదన్నారు. అధర్మం ఎంతో కాలం నిలవదన్నారు. ప్రతి కార్యకర్త, నేతలు ధైర్యంగా టీడీపీ అరాచకాలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండండి. మీకు అండగా మేము నిలబడుతామని చెప్పారు. నియోజకవర్గంలో నిరంతరం పర్యటిస్తామన్నారు. టీడీపీ చేస్తున్న గొడవలకు వడ్డీతో సహా చెల్లిస్తామన్నారు. కార్యకర్తకు ఇబ్బంది వస్తే సహించేదిలేదన్నారు. ఎవరు ఎంత వరకు వెళ్తారో.. చూద్దాం. ప్రజలతో కలిసి పోరాడాల్సిన సమయం దగ్గరలోనే ఉందన్నారు. ప్రజలే తిరుగుబాటు చేస్తే టీడీపీ పారిపోవడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ మేరిగ మురళీ, ఖలీల్ అహ్మద్ మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ పెద్దలు కార్యకర్తలకు అందుబాటులో ఉంటామన్నారు. ఏ అవసరం వచ్చినా కలిసికట్టుగా కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. కార్యకర్తలే పార్టీకి బలమన్నారు. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమన్నారు. కార్యక్రమంలో విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, పార్టీ సీనియర్ నేతలు మలిరెడ్డి కోటారెడ్డి, స్వర్ణ వెంకయ్య, పేర్నాటి కోటేశ్వర్‌రెడ్డి సీహెచ్ హరిబాబుయాదవ్, ఏసునాయుడు, బద్దెపూడి రవీంద్ర, పాశం శ్రీనివాస్, మల్లు సుధాకర్ రెడ్డి, లేబూరు పరమేశ్వర రెడ్డి, రావు శ్రీనివాస్‌రావు, మల్లి నిర్మల, కార్పొరేటర్లు బొబ్బల శ్రీనివాస్ యాదవ్, మూలే విజయభాస్కర్ రెడ్డి, షేక్ ఫమిద, మండల పార్టీ అధ్యక్షులు పుచ్చలపల్లి రాంప్రసాద్ రెడ్డి, నాయకులు మంగళపూడి శ్రీకాంత్ రెడ్డి, పాలకీర్తి రవికుమార్, కల్లూరు లక్ష్మీరెడ్డి, షాలిని, అనితారెడ్డి, రజిని, ఆయా డివిజన్ల వైఎస్సార్‌సీపీ ఇన్చార్జులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ఖలీల్ అహ్మద్



మేరిగ మురళీధర్



ఆత్మీయ సమావేశానికి హాజరైన నెల్లూరు రూరల్ వైఎస్సార్‌సీపీ శ్రేణులు

దాడులు.. విధ్వంసాలు, కూల్చివేతల పాలన :

–ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డి



టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు కానీ, ప్రతిపక్ష కార్యకర్తలు, నేతలపై దాడులు ఆస్తుల ధ్వంసాలు, కూల్చివేతల పాలన ప్రారంభించారని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డి అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయినప్పుడు ఇలాంటి చర్యలకు పాల్పడలేదని గుర్తు చేశారు. కలెక్టర్లు, ఎస్పీలను పిలిపించి ప్రజలందరికీ కులం, మతం, ప్రాంతం, రాజకీయ పార్టీల బేధం లేకుండా న్యాయబద్ధంగా ఉండేలా పరిపాలన ఉండాలని సూచించారని గుర్తు చేశారు. సామాన్యుడికి న్యాయం జరిగేలా చూడాలన్నారు. అయితే ఇప్పుడు టీడీపీ నాయకులు మాత్రం ఇందుకు భిన్నంగా అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని మండి పడ్డారు. అనంతపురంలో జేసీ ప్రభాకర్‌రెడ్డి బూతులు తిట్టడం, అచ్చెన్నాయుడు పచ్చబిళ్లలు పెట్టుకుని వస్తే పనిచేయాలని అధికారులను ఆదేశించడం, అయ్యన్నపాత్రుడు మాటలు దారుణంగా ఉన్నాయన్నారు. ఈ రోజు రాష్ట్ర వైఎస్సార్‌సీపీ కార్యాలయాన్ని పడగొట్టారన్నారు. నెల్లూరు జిల్లా వైఎస్సార్‌సీపీ కార్యాలయం వెంకటేశ్వరపురంలో రెండు ఎకరాల్లో కట్టుకుంటున్నామన్నారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా జేసీబీలతో పడగొడుతామని చెప్పారన్నారు. ప్రతి కార్యకర్తలకు భరోసా కల్పించేందుకు ప్రతి నియోజకవర్గంలో సమావేశాలు ఏర్పాటు చేస్తామన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం :

–మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి



గతంలో ఎప్పుడూ లేని విధంగా టీడీపీ రాష్ట్రంలో శాంతిభద్రతలకు ఏ విధంగా విఘాతం కలిగిస్తుందో చూస్తున్నామని మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. కావలి నియోజకవర్గంలో కార్యకర్తలు, నాయకులను లక్ష్యంగా చేసుకుని వారి ఆస్తులను ధ్వంసం చేస్తున్నారని, నాయకులు, కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. కౌన్సిల్‌కు సంబంధించిన ఆస్తిని ధ్వంసం చేశారన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, 2014లో చంద్రబాబునాయుడుకు అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారన్నారు. 2019లో జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందించామన్నారు. మనం ఏ తప్పు చేయకున్నా ఎందుకో అధికారంలోకి రాలేకపోయామన్నారు. చంద్రబాబు ఏ విధమైన విషయం త్వరలోనే తెలుస్తుందన్నారు. 2029లో జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి సీఎంగా ఎన్నుకుంటారని చెప్పారు.

అరాచకాంధ్రప్రదేశ్‌గా మార్చేశారు

- ప్రమాణస్వీకారం చేయక ముందే దాడులు.. చేశాక విధ్వంసాలు
- రాష్ట్రంలో టీడీపీ దుష్ట సంప్రదాయానికి తెరలేపింది
- 20 ఏళ్ల తర్వాత అభద్రతలోకి సర్వేపల్లి
- మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



మాట్లాడుతున్న మంత్రి కాకాణి

నెల్లూరు (దర్గామిట్ట): 'రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి ఎలా వచ్చిందో ఆ భగవంతుడికే తెలియాలి. ప్రజలిచ్చిన తీర్పుతో అయితే ఆ పార్టీ ఇంత అరాచకాలకు తెగబడేది కాదు. ప్రమాణస్వీకారానికి ముందే తమ పార్టీ శ్రేణులపై దాడులు, చేశాక పార్టీ నేతల ఆస్తుల ధ్వంసంతో అరాచకాంధ్రప్రదేశ్‌గా మార్చేసిందని' మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. ఏం తప్పు చేశారని పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులపై దాడులకు తెగబడుతున్నారో అర్థం కావడం లేదన్నారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో సర్వేపల్లి నియోజకవర్గంలో టీడీపీ మూకలు చేసిన విధ్వంసంతో నష్టపోయిన వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, సానుభూతి పరులపై దాడులను కొనసాగిస్తూ, విధ్వంసం సృష్టిస్తూ, ఆస్తులను హరిస్తూ అన్ని రకాలుగా వాళ్లని మానసికంగా, శారీరకంగా ఇబ్బంది పెట్టేటువంటి పరిస్థితులు తీసుకు వస్తున్నారన్నారు. సర్వేపల్లి నియోజకవర్గం తోటపల్లి గూడూరు మండలం కోడూరులో ఆక్వా రైతు కావల్‌రెడ్డి రంగారెడ్డికి సంబంధిన దాదాపు రూ.50 లక్షలు విలువ చేసే ట్రాక్టర్, ఆక్వా పనిముట్లను తగలబెట్టారన్నారు. ప్రైవేట్ ఆస్తులను, ప్రభుత్వ ఆస్తులను తగలబెట్టడంతో పాటు ఆక్వా పంట గుంతల్లో విషం కలిపి రైతులకు నష్టం కలిగిస్తున్నారన్నారు. ఇటువంటి సంస్కృతి ఎన్నడూ ఎక్కడా చూడలేదన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా ఎటువంటి పురోగతి లేదన్నారు. నష్టపోయిన బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేస్తే వారిపై హత్యాయత్నం కేసులు నమోదు చేస్తున్నటువంటి పరిస్థితి రాష్ట్రం మొత్తం నెలకొందన్నారు. వెంకటాచలం మండలం కంటేపల్లిలో వెంకటేశ్వర్లుకు సంబంధించిన రేకులషెడ్డును ప్రైవేట్ వ్యక్తులు కూల్చారన్నారు. కుటీర పరిశ్రమగా ఇటుకుల తయారీ అన్ని అనుమతులతో నిర్వహిస్తుంటే, అధికారుల ప్రమేయం లేకుండా ప్రైవేట్ వ్యక్తులు కూల్చడం దారుణమన్నారు. ఒక వ్యక్తికి సంబంధినటువంటి ఆస్తిని తొలగించేటువంటి హక్కు తెలుగుదేశం పార్టీ వారికి ఎవరిచ్చారన్నారు. సర్వేపల్లిలో 20 ఏళ్ల తర్వాత ఇలాంటి విధ్వంసాలు మొదలయ్యాయన్నారు. అధికారం ఉందని పాలన గాలికి వదిలేసి వైఎస్సార్‌సీపీకి సంబంధించినటువంటి ఆస్తులు ధ్వంసం చేయడమే ధ్యేయమని ప్రజలకు చెప్పదల్చుకున్నారా అని ప్రశ్నించారు.

18 మంది స్పెషలిస్టు వైద్యుల తొలగింపు

నెల్లూరు (అర్బన్): జిల్లాలోని పల్లెవాసులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గైనకాలజి, ఆర్థోపెడిక్, ఈఎన్‌టీ వంటి స్పెషాలిటీ వైద్య సేవలందించేందుకు గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో నియమించిన 18 మంది స్పెషలిస్టు డాక్టర్లను తొలగిస్తూ టీడీపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ ఉత్తర్వులు రెండు రోజుల క్రితమే జిల్లా వైద్య, ఆరోగ్యశాఖకు చేరాయి. ఈ నెలాఖరుకు వారిని రిలీవ్ చేయనున్నట్టు డీఎంహెచ్‌ఓ పెంచలయ్య తెలిపా రు.

గ్రామీణులకు వైద్య సేవలు దూరం

గత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని స్పెషలిస్టు క్లినిక్‌లను అందుబాటులోకి తెచ్చింది. జిల్లాలో నియమితులైన స్పెషలిస్టు వైద్యులు ప్రతి రోజు రెండు పీహెచ్‌సీలకు వెళ్తూ ఒక్కో పీహెచ్‌సీలో రెండు గంటల పాటు డయాబెటీస్, కీళ్ల ఎముకలు, గైనకాలజీ, అధిక రక్తపోటు తదితర పలు ప్రత్యేక విభాగాల్లో వైద్య సేవలందించారు. దీంతో పల్లె వాసులు పట్టణాల్లోని జిల్లా ఆస్పత్రి, ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి (పెద్దాస్పత్రి), ఏరియా ఆస్పత్రులకు వెళ్లకుండా తమ సమీప పీహెచ్‌సీల్లోనే వైద్య సేవలు పొందేవారు. ఇది ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉండేది. అయితే కొత్తగా అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం వారిని తొలగించడంతో పల్లె వాసులకు మళ్లీ ఆరోగ్య కష్టాలు ప్రారంభం కానున్నాయి. వ్యయప్రయాసాలకోర్చి పట్టణాలకు వైద్య సేవలకు వెళ్లాల్సిన పరిస్థితి వచ్చింది.

వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయం
కూల్చివేతకు టీడీపీ కుట్ర

- పొద్దున్నే హడావుడి చేసిన టౌన్‌ప్లానింగ్
- సాయంత్రానికి నోటీసులు జారీ
- ఏ క్షణంలోనైనా కూల్చేసేందుకు వ్యూహం


టౌన్‌ప్లానింగ్ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖరరెడ్డి

నెల్లూరు (బారకాసు): అధికార మదంతో టీడీపీ చెలరేగిపోతోంది. కక్షపూరితంగా వ్యవహరిస్తోంది. కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ శనివారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర పార్టీ కార్యాలయాన్ని టీడీపీ ప్రభుత్వం కూల్చేసింది. విశాఖపట్నంలోని పార్టీ కార్యాలయానికి నోటీసులు జారీ చేసింది. ఇదే క్రమంలో నెల్లూరు జిల్లా పార్టీ కార్యాలయాన్ని కూల్చేస్తామని హడావుడి చేసి చివరకు నోటీసులు అంటించిపోయారు. నెల్లూరు నగరంలోని వెంకటేశ్వరపురంలో ఉన్న భగత్‌సింగ్‌నగర్ ప్రాంతంలో రెండు ఎకరాల భూమిని వైఎస్సార్‌సీపీ 33 ఏళ్ల పాటు లీజుకు తీసుకుంది. ఆ స్థలంలో నిర్మిస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయ భవనాన్ని బుల్డోజర్లు, జేసీబీలతో కూల్చేస్తామంటూ నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారులు శనివారం హడావుడి చేయడం సంచలనం రేపుతోంది. భవన నిర్మాణానికి సంబంధించిన ప్లానింగ్ అనుమతులు చూపించాలని వాచ్‌మెన్లపై ఒత్తిడి చేశారు. ఈ విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖరెడ్డి, నెల్లూరు సిటీ ఇన్‌చార్జి, డిప్యూటీ మేయర్ ఖలీల్‌అహ్మద్ అక్కడికి చేరుకుని రెండు రోజుల సమయం ఇస్తే డాక్యుమెంట్లు చూపిస్తామని చెప్పి నా దూకుడుగా ప్రవర్తించారు. ఎప్పటినుంచో పా ర్టీ కార్యాలయ భవన నిర్మాణం జరుగుతుంటే ఇంత వరకు రాని అధికారులకు ఇప్పుడు గుర్తుకొచ్చిందా అంటూ ఎమ్మెల్సీ ప్రశ్నించారు. ఇప్పుడు ఎందుకు ఇంతలా హడావుడి చేస్తున్నారో అర్థమవుతోందన్నారు. ఈ క్రమంలో పార్టీ శ్రేణు లు సమీకరణ కావడంతో రెండు రోజుల్లో పత్రాలు చూపించాలంటూ వెళ్లిన అధికారులు సాయంత్రానికి నోటీసులు తెచ్చి నిర్మాణంలో ఉన్న భవనానికి అంటించారు. టౌన్‌ప్లానింగ్ అధికారుల హడావుడి చూస్తుంటే.. ఏక్షణంలోనైనా భవనాన్ని కూల్చేసే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది.

నేత్రపర్వంగా చాముండేశ్వరీదేవి కల్యాణం


విశేషాలంకారంలో చాముండేశ్వరీదేవి


కల్యాణోత్సవానికి హాజరైన భక్తజనం

ఇందుకూరుపేట: వేదపండితుల మంత్రోచ్చారణలు.. మంగళ వాయిద్యాలు..భక్తుల జయజయ ధ్వానాల నడుమ చాముండేశ్వరీదేవి సమేత త్రిశూలేశ్వరస్వామి కల్యాణోత్సవం నేత్రపర్వంగా సాగింది. మండలంలోని గంగపట్నంలో కొలువైన చాముండేశ్వరీదేవి బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టం కల్యాణోత్సవాన్ని శనివారం వేకువజామున శాస్త్రోక్తంగా నిర్వహించారు. తొలుత చాముండేశ్వరీదేవిని పుష్పాలతో విశేషంగా అలంకరించి ఊరేగింపుగా గ్రామం నుంచి ఆలయం వద్దకు తీసుకొచ్చారు. అనంతరం కల్యాణ వేదికపై కొలువుదీర్చి త్రిశూలేశ్వరస్వామితో శాస్త్రోక్తంగా కల్యాణ వేడుకను జరిపారు. జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన భక్తజనం కల్యాణ ఘట్టాన్ని తిలకించి పరవశంతో పులకించిపోయారు.అమ్మవారికి పూలంగిసేవను కనులపండువగా నిర్వహించారు. పూలంగిసేవకు ఉభయకర్తలుగా చేజర్ల వెంకటరమణయ్య, కవిత దంపతులు, కుమారుడు వెంకట సందీప్ వ్యవహరించారు. చాముండేశ్వరీదేవి భక్త బృందం ఆధ్వర్యంలో భారీ స్థాయిలో అన్నప్రసాద వితరణ చేశారు.

ఒక్కటైన నూతన వధూవరులు

చాముండేశ్వరీదేవి కల్యాణోత్సవ శుభగడియల్లో ఏకమైతే మంచి జరుగుతుందనే నమ్మకంతో మూడు జంటలు ఒక్కటయ్యాయి. కొత్త జంటలను ఆశీర్వదించేందుకు వచ్చిన బంధుమిత్రులతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది. కోవూరు సీఐ శ్రీనివాసరావు, ఇందుకూరుపేట ఎస్సై వీరేంద్రబాబు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

వేడుకగా వసంతోత్సవం

చాముండేశ్వరీదేవి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి వసంతోత్సవాన్ని వేడుకగా నిర్వహించారు. అనంతరం త్రిశూలేశ్వరస్వామి ఉత్సవం, గంగోత్సవం జరిపారు. గంగోత్సవానికి ఉభయకర్తలుగా యాదవ సోదరులు వ్యవహరించారు.

బ్రహ్మోత్సవాల్లో నేడు .

చాముండేశ్వరీదేవి బ్రహ్మోత్సవాల్లో అత్యంత ముఖ్యమైన సిరిమాను(రథోత్సవం) ఉత్సవాన్ని ఆదివారం రాత్రి నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా అగ్నిగుండం, ధ్వజావరోహణ, తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఉదయ తీర్థవాది కార్యక్రమం నిర్వహించనున్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- కలెక్టర్ ఎం.హరినారాయణన్


వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లాలోని అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ హరినారాయణన్

నెల్లూరు (దర్గామిట్ట): సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఎం హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, గ్రామీణ నీటి సరఫరాశాఖ అధికారులు, మండల వైద్యాధికారులతో డయేరియా నియంత్రణ, సీజనల్ వ్యాధులు, పారిశుధ్య కార్యక్రమాలపై కలెక్టరేట్ నుంచి కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో డయేరియా నియంత్రణపై జూలై 1 నుంచి ఆగస్టు 31వ తేదీ వరకు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం కల్పించాలన్నారు. జిల్లాలో డయేరియా నియంత్రణకు ప్రణాళికలు తయారు చేయాలన్నారు. జిల్లాలో డయేరియా మరణాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో తాగునీరు కలుషితమైన ప్రాంతాల్లో ప్రజలు నీటిని వినియోగించకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అర్బన్ ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్లు, గ్రామీణ ప్రాంతాల్లో ఎంపీడీఓలు తాగునీటి పథకాలను పరిశీలించాలన్నారు. 0 నుంచి 5 ఏళ్లలోపు పిల్లలు డయేరియా మరణాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వైద్యారోగ్యశాఖ అధికారులు అంటు వ్యాధులపై ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని తాగునీటి రక్షిత పథకాలను ప్రతి 15 రోజులకు ఒకసారి శుభ్రపరచాలన్నారు. తాగునీటి ట్యాంకులు శుభ్రం చేసిన వెంటనే క్లోరినేషన్ చేయాలన్నారు. జిల్లాలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో సంబంధిత అధికారులు నీటి నమూనాలు తీసి తప్పనిసరిగా పరీక్షలు చేయాలన్నారు. జిల్లాలో నీటి ఓవర్‌హెడ్ ట్యాంకులకు మరమ్మతులు ఉంటే వెంటనే చేపట్టాలన్నారు. జిల్లాలోని ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు తాగునీటి ఆర్వో ప్లాంట్లను తనిఖీలు చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పరిషత్ సీఈఓ కన్నమనాయుడు, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి పెంచలయ్య, జిల్లా పంచాయతీ అధికారిణి సుస్మిత తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

కొనసాగుతున్న కక్ష సాధింపు చర్యలు

నెల్లూరు(క్రైమ్): మాజీ వలంటీర్లను అడ్డం పెట్టుకున్న అధికార టీడీపీ నేతలు వైఎస్సార్‌సీపీ శ్రేణులపై కక్ష సాధింపు చర్యలు కొనసాగిస్తూనే ఉన్నారు. ఇప్పటికే మాజీ వలంటీర్ల ద్వారా చిన్నబజారు, దర్గామిట్ట, వేదాయపాళెం, బాలాజీనగర్ పోలీసుస్టేషన్లలో ఆయా స్టేషన్ల పరిధిలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై ఫిర్యాదులు చేయించడంతో పోలీసులు కేసులు నమోదు చేశారు. తాజాగా శనివారం 29వ డివిజన్‌కు చెందిన వైఎస్సార్‌సీపీ నేతలపై మాజీ వలంటీర్ల ద్వారా వేదాయపాళెం పోలీసులకు ఫిర్యాదు చేయించారు. పోలీసు కేసులతో వైఎస్సార్‌సీపీ నేతలను భయాందోళనకు గురిచేసేందుకే ఈ తరహా దుశ్చర్యలకు పాల్పడుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచే టీడీపీ నేతలు జిల్లా వ్యాప్తంగా వైస్సార్‌సీపీ శ్రేణులే లక్ష్యంగా భౌతిక దాడులు, ఆస్తుల విధ్వంసానికి పాల్పడుతూనే ఉన్నారు. టీడీపీ నేతల తీరుపై ప్రజల్లో సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

చిరుతపులి కాదు.. హైనా


అటవీ ప్రాంతంలో కనిపించిన జంతువు పాదముద్ర

మర్రిపాడు: మండలంలోని డీసీపల్లి మజారా ఖాన్‌సాహెబ్‌పేట సమీపంలోని అటవీ ప్రాంతంలో గ్రామస్తులకు కనిపించిన జంతువు చిరుతపులివి కాదని, హైనా అని ఆత్మకూరు డీఆర్వో మాధవరావు తెలిపారు. శనివారం ఖాన్‌సాహెబ్‌పేట సమీపంలోని అటవీప్రాంతంలో చిరుతపులి వంటి జంతువును గ్రామస్తులు గమనించి అటవీశాఖ అధికారులకు సమాచారం అందజేశారు. దీంతో ఆత్మకూరు డీఆర్వో మాధవరావు అనంతసాగరం ఫారెస్ట్ రేంజర్‌తో కలిసి పాదముద్రలను పరిశీలించారు. అవి చిరుతపులి పాదముద్రలు కావని, హైనావిగా ఉన్నాయని తెలిపారు. చిరుతపులి సంచారం లేదని, గ్రామస్తులు భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదన్నారు.

వెంగమాంబ ఉత్సవాలకు 45 బస్సులు

నెల్లూరు సిటీ: దుత్తలూరు మండలం నరవాడలో కొలువైన వెంగమాంబ పేరంటాలు ఉత్సవాలకు ఆర్టీసీ అధికారులు 45 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. నెల్లూరు ప్రధాన బస్టాండ్, ఆత్మకూరు, ఉదయగిరి, కందుకూరు డిపోల నుంచి ఉత్సవాలకు తరలివెళ్లే భక్తుల సౌకర్యార్థం బస్సులను ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ ఆర్‌ఎం శేషయ్య శనివారం తెలిపారు. భక్తులు ఆర్టీసీ బస్సులను వినియోగించుకోవాలని కోరారు.

ఆదాల కార్యాలయం ఎదుట టీడీపీ కార్యకర్త వీరంగం

నెల్లూరు సిటీ: నగరంలోని మినీబైపాస్‌రోడ్డులోని మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి కార్యాలయం ఎదుట టీడీపీకి చెందిన ప్రసాద్‌చౌదరి శనివారం వీరంగం సృష్టించాడు. ఆదాల ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన తన కార్యాలయంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గ కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమయంలో ప్రసాద్ కార్యాలయం వద్దకు చేరుకుని తన కారును పార్కింగ్ చేసే ప్రయత్నం చేశాడు. మాజీ ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి కారు అడ్డంగా ఉందని, కారును పక్కకు తీయమని డ్రైవర్‌ను బెదిరించారు. విక్రమ్‌రెడ్డిని దుర్భాషలాడుతూ ఏకవచనంతో బూతులు తిట్టాడు. అదే సమయంలో ఆదాల ఇంట్లోకి చొరబడే ప్రయత్నం చేయగా, కార్యకర్తలు అడ్డుకున్నారు. దీంతో వారిపై కూడా దాడికి పాల్పడుతూ వీరంగం సృష్టించాడు.

విద్యుత్ లైన్‌మెన్‌పై దాడి హేయం


మాట్లాడుతున్న ఎస్‌ఈ విజయన్

నెల్లూరు(వీఆర్సీసెంటర్): విద్యుత్ లైన్‌మెన్ సురేంద్రపై దాడి హేయమైన చర్య అని ఏపీఎస్పీడీసీఎల్ జిల్లా సర్కిల్ ఎస్ఈ విజయన్ ఖండించారు. ఇందుకూరుపేట మండలం కొరుటూరుకు చెందిన విద్యుత్ లైన్‌మెన్ సురేంద్రపై దాడి జరిగిన నేపథ్యంలో ఎస్ఈ శనివారం అక్కడికి వెళ్లి పరామర్శించారు. అనంతరం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులపై దాడి చేయడం సరికాదన్నారు. విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై దాడి చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. జిల్లాలో ఎక్కడైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే చట్టప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉద్యోగులు అభద్రతాభావానికి లోనుకావద్దన్నారు. దాడికి పాల్పడిన వ్యక్తిపై కేసు పెట్టడం జరిగిందని, ఈ విషయంపై పోలీసు ఉన్నతాధికారులతోనూ మాట్లాడడం జరిగిందని తెలిపారు.

నెల్లూరువాసికి ఉత్తమ యోగా గురువు పురస్కారం



పురస్కారాన్ని అందుకున్న అరుణకుమారి

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): నెల్లూరుకు చెందిన యోగా గురువు పీ అరుణకుమారి ఉత్తమ యోగా గురువు అవార్డు–2024ను పొందారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని తమిళనాడు స్పోర్ట్స్ యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో చెన్నైలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో పాండిచ్చేరి యూనివర్సిటీ యోగాచార్య డాక్టర్ ఆనంద్‌బాల యోగిభవానీ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. దక్షిణ భారతదేశ స్థాయిలో ఉత్తమ యోగా గురువు పురస్కారాన్ని అరుణకుమారి అందుకోవడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.


బావి నీటిని పరిశీలించిన డీపీఓ


బావిలోని నీటిని పరిశీలిస్తున్న డీపీఓ, సీఈఓ

సోమశిల: అనంతసాగరంలో గుంతబజార్ సమీపంలో ఉన్న బట్టేపాడు బావిలోని నీటిని జిల్లా పంచాయతీ అధికారి సుస్మితారెడ్డి శనివారం పరిశీలించారు. శనివారం కలెక్టర్ ఎం హరినారాయణన్ నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌లో బట్టేపాడు బావిలోని నీరు కలుషితమై ఉందని, ఆ నీటిని ప్రజలు తాగుతున్నారని అనంతసాగరం వైద్యాధికారి విన్నవించారు. ఈ మేరకు కలెక్టర్ ఆదేశాలతో జెడ్పీ సీఈఓ కన్నమనాయుడుతో కలిసి డీపీఓ బావిని సందర్శించి నీటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బావిలోని నీరు కలుషితమై ఉందని వైద్యాధికారి తెలియజేయడంతో వచ్చి పరిశీలించామన్నారు. బావి నీటిని పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపుతున్నామని, ఆదివారం మధ్యాహ్నంలోగా ఫలితాలు వస్తాయన్నారు. ఆ లోపు బావి నీటిని వాడే వారు కాచి చల్లార్చి తాగాలని సూచించారు. జిల్లాలోని వాటర్ ట్యాంకుల్లో క్లోరినేషన్ చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మినరల్ వాటర్ ప్లాంట్లను సందర్శించి నీటిని పరిశీలించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నో డయేరియా సర్వే నిర్వహిస్తున్నామన్నారు. కలెక్టర్ హరినారాయణన్ ఆదేశాల మేరకు ప్రతి ప్రాంతంలో నీటి నాణ్యతా పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ప్రజలకు శుద్ధమైన నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఐసీడీఎస్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ఒక బృందంగా ఏర్పడి అవగాహన కార్యక్రమాలు సైతం నిర్వహించనున్నట్లు వివరించారు. ఆమె వెంట డీఎల్‌పీఓ నారాయణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సుదర్శన్, ఈఓపీఆర్డీ రమేష్, ఏఓ మస్తాన్, సర్పంచ్ శోభ, పంచాయతీ సెక్రటరీలు ఉన్నారు.

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్: (లైవ్)	రూ.150	స్కిన్‌లెస్ చికెన్:	రూ.294
లేయర్ (లైవ్)	రూ.120	లేయర్ చికెన్:	రూ.104
బ్రాయిలర్ చికెన్:	రూ.264		



సండే క్లాసిఫైడ్స్ సాక్షి

EDUCATION

■ స్కూల్ ఆఫ్ నర్సింగ్: GNM 3 Yrs. గవర్నమెంట్ &మేనేజ్‌మెంట్ సీట్స్ కలవు. అర్హత : ఇంటర్ (సైన్స్ & ఆర్ట్స్ గ్రూప్స్ వాళ్ళకు అవకాశం కలదు). సంప్రదించండి : 92466 75657 [V- 823808]

■ B.Sc. ఫోరెన్సిక్ సైన్స్, అగ్రికల్చర్, AI & ML, డేటాసైన్స్ కోర్సులు. అర్హత: ఇంటర్. Bi.PC /MPC; B.VOC. డైరీయింగ్ & AH; BBA AVIATION. అర్హత: ఇంటర్ ఏ గ్రూపైనా. అడ్మిషన్లకై సంప్రదించండి.ఆంధ్ర లయోల కాలేజ్, విజయవాడ. ఫోన్: 74166 98395, 78936 74699 [V- 2600]

DIRECT FINAL YEAR

■ Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA. Regular/lateral entry. 9381287629 [T-2130]

HOME TUTION

■ 1st to Inter (CBSE, State, ICSE) మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్ట్‌లను మీ ఇంటి వద్ద / ఆన్‌లైన్‌లో బోధించుటకు 20Yrs Exp. ఉన్న టీచర్ కొరకు సంప్రదించండి: 97052 73193. [NA-23487]

REAL ESTATE

■ బాలాజీ రియల్ ఎస్టేట్స్ : ఇళ్ళు, పొలాలు, ప్లాట్లు, అపార్ట్‌మెంట్లు కొనదలచిన, అమ్మదలచిన వారు సంప్ర: S.V.సుబ్బారెడ్డి, CPMసెంటర్, బాలాజీనగర్, నెల్లూరు. సెల్: 94410 37366. [NA-23507]

■ స్పాట్ క్యాష్‌తో కనుపర్తిపాడు, వడారుపల్లి, కొండాయపాళెం,కల్లూరుపల్లి,బుజబుజనెల్లూరు, వేదాయపాళెం పరిసర ప్రాంతాలలోని అన్ని లే అవుట్ల నందు ప్లాట్‌లు కొనబడును. 98494 89529. [NA-6472]

FLAT FOR SALE

■ 3BHK Flat For Sale. MNL Pride Block-A, Pardha Saradhi Nagar, Nellore. Contact: 94402 90276. [N-1260125]

■ నెల్లూరులో చిల్డ్రన్స్ పార్క్ వద్ద పావని సుప్రీమ్ 404A, 2BHK, సీలింగ్, ఉడ్‌వర్క్‌తో అమ్మబడును. డెంటల్ కొండారెడ్డి వీధి. వివరములకు సంప్రదించండి: 77021 94500. [N - 1246173]

■ నెల్లూరు, కరెంట్ ఆఫీస్ సెంటర్, బుల్లెట్ షోరూమ్ వెనుక రిత్విక్ ఎన్‌క్లేవ్‌లో కారుపార్కింగ్, ఉడ్ వర్క్ గల 3 బెడ్‌రూం హౌస్ (1490 Sft) అమ్మబడును. సంప్రదించండి: 94944 71908. [NA-620]

■ నెల్లూరు వేదాయపాళెం రైల్వే స్టేషన్ రోడ్‌లో 2బెడ్‌రూమ్ కప్‌బోర్డ్స్, సీలింగ్, కార్ పార్కింగ్ వసతులు గల అపార్ట్‌మెంట్ అమ్మబడును. వివరములకు సంప్రదించండి: 79898 22048. [NA-2660]

■ నెల్లూరు,మాగుంట లేఅవుట్ మెయిన్‌రోడ్‌లో పావనీ ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్‌లో అన్ని సౌకర్యములతో డూప్లెక్స్. 3 BHK Flat. 1853 Sq.feet, E/F అమ్మకమునకు కలదు. ఫోన్: 80747 84246. [V- 2571]

■ నెల్లూరు, ధనలక్ష్మీపురం, బొల్లినేని నర్సింగ్ కాలేజీ దగ్గర మెయిన్‌రోడ్డులోని నూతన అపార్ట్‌మెంట్‌లో 2 & 3 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. రెడీ టూ ఆక్యుపై. సంప్ర॥ 9490143169 [G-95]

■ Flat For Sale : అన్నమయ్య సర్కిల్ నుండి కొండాయపాళెం వెళ్లే రూటులో గంగోత్రినగర్‌లో వరుణ్ రెసిడెన్సీ నందు 2BHK (1050Sft) & 3BHK (1800Sft) గృహప్రవేశానికి సిద్ధంగా వున్నవి. వివరములకు సంప్రదించండి : 63014 30789, 99663 77867. [NA-23472]

■ నెల్లూరు, బి.వి.నగర్, సంఘమిత్ర స్కూలు ఎదురుగా, ఆధునిక వసతులతో NUDA మరియు AP RERA నిబంధనలను అనుసరించి గృహప్రవేశములకు సిద్ధముగా ఉన్న Sanghamitra Homes Apartment నందు 2BHK Flats అమ్మకమునకు కలవు. సంప్రదించండి : 99593 90066, 92472 56585, 94933 09777. [NA-23475]

HOUSE FOR SALE

■ Guest House for Sale, Sites area 108 anks, Constr 11 anks, read to Use, 40 Laks Only, Podalakur. Contact: 9347556677, 9908098799. [NA-23481]

■ Independent House West Facing 21 Ankanams Sai Krishna Nagar Layout, Opp : Bharat Petroleum, N.T.R.Nagar Bypass, Nellore. Ph : 78938 44786, 72077 07786 [V- 2562]

■ నెల్లూరు సిటీ నవాబుపేటలో 12 అంకణాల స్థలంలో 25అంకణాల కట్టుబడి క్రింద డబుల్ బెడ్ రూమ్ , 1st ఫ్లోర్ సింగిల్ బెడ్‌రూమ్ ఆపైన ఒక్క రూమ్ గల ఇల్లు అమ్మబడును. ధర: 55లక్షలు. సంప్రదించండి: 98489 97364. [NA-635]

ప్రకటన గోరంత
స్పందన కొండంత

LAND FOR SALE

■ నార్త్‌రాజుపాళెం, నేషనల్ హైవే - 16కి అనుకొని ఉన్న 9 ఎకరముల పొలము అమ్మబడును. వివరములకు సంప్రదించండి. సెల్: 99499 21853, 93908 45455. [NA-23543]

RENT / LEASE

■ Commercial Space 3200 Sqft అద్దెకు కలదు. నెల్లూరు, రామలింగాపురం 2వ వీధిలో East Facing 1st Floor Rent / Lease. వివరములకు సంప్రదించండి: 99454 58899. [NA-23434]

■ స్కూలు బిల్డింగ్ లీజు / అద్దెకి. నెల్లూరు నగరం, మిలటరీ కాలనీ, కొండాయపాళెం రైల్వే గేట్ దగ్గర ఉన్న S.A.స్కూలు (రక్షణ సైన్యం స్కూల్) బిల్డింగ్ గ్రౌండ్ ఫ్లోర్లో సుమారుగా 20×15 Sft. సైజు 4 రూములు, 1st ఫ్లోర్‌లో 10×10Sft 2చిన్న రూములు, 40×12 Sft రేకుల షెడ్డు & 9 అంకణముల ఖాళీ స్థలము ఉన్న భవనము ప్రభుత్వ ప్రైవేట్ ఆఫీసులకు, స్కూల్స్‌కి, గోడౌన్స్‌కి అన్ని కమర్షియల్ అవసరాలకి సంస్థ నియమ నిబంధనలు ప్రకారం లీజు/అద్దెకి ఇవ్వబడును. సంప్ర: 92994 59255. [NA-11128]

PLOT FOR SALE

■ Urgent Sale Commercial Site : 80 anks DTCP Plot for Sale @ 65,000/- per ank, Podalakur.Cell: 9347556677, 9908098799. [NA-23480]

■ ఆత్మకూరు నెల్లూరుపాళెం ఇంజనీరింగ్ కాలేజీ వద్ద DTCP అప్రూవ్డ్ లే అవుట్ నందు 40,60 అంకణాల తూర్పు ప్లాట్లు అమ్మకానికి కలవు. సంప్రదించండి: 94415 82575, 93812 43199. [NA-11111]

■ ఇన్వెస్ట్‌మెంట్‌కి / వెంటనే ఇల్లు కట్టుకొనుటకు నెల్లూరు, పరిసర ప్రాంతాలలో తక్కువ బడ్జెట్‌తో ప్లాట్లు కలవు. వివరములకు సంప్రదించండి: 77806 89612. [NA-23486]

■ ఆత్మకూరు నెల్లూరుపాళెం ఇంజనీరింగ్ కాలేజీ వద్ద DTCP అప్రూవ్డ్ అవుట్ నందు 40, 60 అంకణాలు గల తూర్పు ప్లాట్లు అమ్మకానికి కలవు. సంప్ర: 94415 82575, 93812 43199. [NA-6455]

TO-LET

■ మన నెల్లూరు నగరం, దర్గామిట్ట, GT రోడ్డు ఫేసింగ్ కలిగి ఫుల్ ఫర్నిచర్‌తో వెంటనే ఉపయోగించుటకు రెడీగా రెస్టారెంట్ అద్దెకు ఇవ్వబడును. కావలసిన వారు సంప్ర: 74166 65251. [N-1246175]

■ నెల్లూరు, ట్రంక్ రోడ్‌లోని కామాక్షి కాంప్లెక్స్ నందు S-3, 950Sqft గల అన్ని కమర్షియల్ షాపులకు ఫర్నిచర్‌తో సహా బాడుగకు ఇవ్వబడును. సంప్రదించండి: 96665 36778. [NA-606]

■ నెల్లూరు, ఉస్మాన్‌సాహెబ్‌పేట, వాణిశ్రీ వీధిలో గల 3అంతస్తుల బిల్డింగులో 2డబుల్ బెడ్ రూమ్‌లు, ఒక సింగిల్ బెడ్‌రూమ్ బాడుగకు కలవు. రూ॥ 7,500/- & 6,500/-. సెల్:77804 73748. [NA-23482]

■ నెల్లూరు, ధనలక్ష్మీపురం నారాయణ ఐఐటి క్యాంపస్, కలివెలపాలెంరోడ్ దగ్గరలో గల ఇండిపెండెంట్ 2BHK నూతన భవనం. రూ: 10,500/-బాడుగకుకలదు.సంప్ర:8179122241. [NA-23513]

■ బృందావనం గణేష్ మెస్ ఎదురుగా సెంట్రల్ బ్యాంక్ బిల్డింగ్ ఫోర్త్ ఫ్లోర్‌లో సింగిల్ బెడ్ రూమ్ ఫ్యామిలీకి హౌస్ బాడుక్కి ఇవ్వబడును. 99630 14114 [G-9434]

SERVICES

■ బుజ్జీస్ బ్యూటీపార్లర్, Opp. సండేమార్కెట్ పొగతోట, నూతన విధానాలతో స్పెషల్ ట్రీట్‌మెంట్ కలదు. బ్రైడల్ మేకప్, హెయిర్ స్టైల్ మా ప్రత్యేకత. సంప్రదించండి: 2347011. [NA-5367]

TOURS & TRAVELS

■ తేది 7.7.24 నెల్లూరు నుండి 2+2, హైటెక్ బస్సు ప్రయాణం, 6రోజులు, రామేశ్వరం యాత్ర. ఉ॥ కాఫీ, టిఫిన్, భోజనం వసతులతో సంప్ర: S.V.S.ట్రావెల్స్, సెల్: 9494285654. [NA-23506]

■ కార్తీకమాసంలో కాశీ, అయోధ్య, నైమిశారణ్యం చిత్రకూటం,అలహాబాద్,వింధ్యాచలం,సీతామఢి, గయ, బుద్ధగయ తేదీ తేది 14-11-24,10రో॥ టిక్కెటు 1కి 18,000/-(బస్సు, రూం+భోజనం). కె.వాసు, నెల్లూరు. సంప్ర: 94913 40504. [NA-23549]

WANTED

■ Wanted Teachers to Teach Social 8-10 Classes. Attractive Salary. Further Details Contact : 86392 64235, 89858 50824. [NA-11130]

■ Looking for Site Supervisors for Civil Construction. Qualification: Diploma in Civil, Degree. Attractive Salary. Contact: 99631 78776. [NA-11137]

■ Wanted Female Teachers to Teach English,Maths,Science for Primary Classes. Sri Krishna Chaitanya E.M School, Brahman Street Santhapet, NLR. 94405 49459. [NA-23548]

■ Wanted Lady Teacher for I, II Classes, 3 to 6th English, Maths, Science. City E.M.High School, Santhapeta, NLR. Contact: 94405 73074. [NA-23544]

■ B.Tech, BE, Diploma (EEE, ECE, Mechanical) Fresh Female Candidates having Knowledge in MS Office, CAD and Handling Projects at Field. 9150061325, 7842015550. [NA-6479]

■ Wanted Teachers to Teach Maths and Hindi Subject 2 to 6 Classes Salary Rs:10,000/- to 12,000/-. Contact Number: 84998 16075. [NA-11134]

■ Wanted Teachers (F) for PS & HS Phy & Eng (M/F) with min 2yrs Experience. Contact:SMMI EM High School. Venkateswara Puram, NLR. Cell : 93923 31472. [NA-6464]

■ Wanted Teachers for Primary, Pre-Primary & High School. Ladies are preferable. Salary : 15,000/-. Further Details Contact : 81850 06373. [NA-6478]

■ REQUIRED TEACHERS FOR BIOLOGY AND MATHS FOR HIGHER CLASSES. GOOD SALARIES AND FREE FOOD. CALL 9110557746. [A-3239]

■ Wanted Principal, Maths, English, Social For High School, Free Accommodation. Ph: 8639096944/ 8142660770 [HA-287]

■ Wanted Requirement Office Assistants, Co-ordinators (Female) @ Reputed Software Training Company in Nellore. Qlf: B.Tech, M.C.A, M.Sc & Any Degree, Good Communication Skills. Cell : 79898 95387, 89858 38512. [NA-11132]

■ Wanted Telugu Teacher for High School, Hindi Teacher for Primary, Maths Corrections Teacher, P.E.T, Spoken English Teacher etc.,to work in a school at vedayapalem, Nellore-4. Contact: 99638 26419. [NA-6483]

■ ప్రముఖ కంపెనీలో వర్క్ ఫ్రం హోం వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. జీతం 15-20 వేలు. కాల్/ వాట్సాప్ చేయగలరు. సంప్ర. సెల్ : 95026 15217 [M-1185223]

■ ప్రముఖ కంపెనీలో వర్క్ ఫ్రం హోమ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం: 15-25 వేలు, మీ పేరు, అడ్రస్ కాల్ / వాట్సాప్ చేయగలరు. 79934 59404. [M-1185224]

■ ప్రముఖనిధి బ్యాంకు నందు పని చేయుటకు అసిస్టెంట్ మేనేజర్స్, అకౌంటెంట్స్ & ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. వివరములకు సంప్రదించండి: 73304 87984. [N-1246119]

■ ఆన్‌లైన్ & జిరాక్స్ సెంటర్ యందు పని చేయుటకు పు/స్త్రీ కావలెను. Qlf: Computer Knowledge. Salary : 10,000 to 15,000. VRC Center, Nellore. Contact: 7799514388. [N-1246177]

■ నెల్లూరు పరిసర ప్రాంతాలలో ప్రముఖ కంపెనీలలో పని చేయుటకు సెక్యూరిటి గార్డ్స్ కావలెను. మరియు FO'S House Keeping, ఆయాలు కావలెను. సంప్రదించండి: 9948425418. [N-1246174]

■ గూడూరు Airtel షోరూం నందు ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా పని చేయుటకు యువకులు కావలెను.అర్హత:10thపాస్,గూడూరు పరిసరప్రాంతాల వారికి ప్రాధాన్యత. సంప్ర: 98491 41777. [N-1246115]

■ కావలి, ముసునూరు, G.D.నాయుడు I.T.I నందు పని చేయుటకు అనుభవం కల్గిన కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. వెంటనే సంప్రదించండి: 99120 27326, 90009 19753. [N-1246121]

■ SSK Global Diabeties Centre Nellore నందు అనుభవజ్ఞులైన Male / Female నర్సులు, వార్డు బాయ్స్ కావలెను. మంచి ఆకర్షణీయమైన జీతం కలదు. సంప్రదించండి: 93462 39239. [N-11136]

■ రియల్ ఎస్టేట్ రంగంలో పని చేయుటకు టెలికాలర్స్, రిసెప్షనిస్ట్, మేనేజర్లు (M/F) కావలెను. సంప్రదించండి: 79953 99341, 83746 99751. [NA-11135]

■ నెల్లూరు నగరంలోని ప్రముఖ హైస్కూల్‌లో సోషల్, బయాలజీ & తెలుగు సబ్జెక్టులను బోధించుటకు టీచర్లు కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్ : 88858 05673. [NA-11131]

■ అమ్మ నావెల్టీస్ నందు పని చేయుటకు సేల్స్ గర్ల్స్ కావలెను. జీతం: 8000/- to 11000/-. కాపువీధి, నెల్లూరు. వివరములకు సంప్రదించండి: 92464 35292, 73307 90839. [NA- 23458]

■ మెడికల్‌షాపులో పని చేయుటకు ఫ్రెషర్స్ లేదా అనుభవం గల కౌంటర్ సేల్స్ స్టాఫ్, క్యాషియర్, డెలివరీ చేయుటకు స్టాఫ్ కావలెను. ఆకర్షణీయ జీతం. సంప్రదించండి: 96185 39314. [NA-640]

■ నెల్లూరు, మాగుంట లేఅవుట్‌లోని మా సంస్థలోని ఆఫీసులో పని చేయుటకు (ప్యాకింగ్ & టెలికాలింగ్) మహిళ కావలెను. వివరములకు సంప్రదించండి: 88850 13222. [NA-11133]

■ ప్రముఖ బంగారు సంస్థ నందు ఫీల్డ్ మీద పని చేయుటకు Degree/Diploma గల Fresh / Exp. Male Candidates కావలెను. ట్రైనింగ్ ఇవ్వబడును. సంప్రదించండి: 91500 61325, 91500 11538. [NA-6480]

■ నెల్లూరులోని ప్రముఖ రెస్టారెంట్‌లో పని చేయుటకు లేడీ క్యాషియర్, అకౌంటెంట్, కొప్పెన్లు, స్టీవార్డులు, సప్లయర్లు కావలెను. వివరములకు సంప్రదించండి: 98666 11467. [NA-6481]

■ నెల్లూరులోని ప్రముఖ రియల్ ఎస్టేట్ నందు మార్కెటింగ్ చేయుటకు అనుభవం కల్గిన మార్కెటింగ్ లీడర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం/ ఇన్సెంటివ్స్ కలదు.9652667237, 9849002009. [NA-23542]

■ నెల్లూరులోని ప్రముఖ ఆయిల్ ఫ్యాక్టరీలో పని చేయుటకు సెక్యూరిటీగార్డ్స్ కావలెను. జీ: 17,000. 12గం॥డ్యూటీ,ఫ్రీ రూం + మెస్ సౌకర్యం కలదు. Q:10th P/F.Age: 20-45Yrs. Ph:9959444086. [NA-23540]

■ శ్రీ మ్యారేజ్ కన్సల్టెన్సీ నందు పని చేయుటకు లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. అడ్రస్: కొండాయపాళెం గేట్ ఎదురువీధి, నెల్లూరు. సంప్రదించండి: 88855 67277, 89850 48177. [NA-6463]

■ హౌస్‌కీపింగ్ బాయ్స్, రూమ్ సర్వీస్ బాయ్స్ మా హోటల్‌లో పని చేసేందుకు కావలెను. సంప్రదించండి:హోటల్ అభిరాం,ఆచారి వీధి, నెల్లూరు. సెల్: 93984 95405. [NA-2658]

■ మా బైక్ షోరూం నందు పని చేయుటకు మెకానిక్స్, ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. కనీసం 2 నుండి 3 సంవత్సరాల అనుభవం ఉండవలెను. ఆకర్షణీయ జీతం.9392175115, 93921 85115. [NA-630]

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్‌లో వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి + భోజనం జీ:18K. ఫోన్: 9640258899 /9640468899 [H-799894]

■ కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీ/ పురుషులు, ఆయా, నర్సులు, వంట వారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15000-40000,ఫ్రీరూం+భోజనం.HYD. 6309020999 [HA-273]

■ కావలి పట్టణంలో మారుతీ సుజుకి కార్స్ కంపెనీలో పనిచేయుటకు అనుభవం కలిగిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: డిగ్రీ. భార్గవి ఆటో మొబైల్స్, కావలి. వివరములకు సంప్రదించండి: 9550738999, 7658924447. [N-1249376]

■ శుభమస్తు షాపింగ్‌మాల్, నెల్లూరు మా వేర్ హౌసింగ్ నందు పని చేయుటకు ఫ్రెషర్స్ అనుభవం కలిగిన కంప్యూటర్ ఆపరేటర్ & అకౌంటెంట్ కావలెను. P.F & ESI సదుపాయం కలదు. సంప్రదించండి: 72072 16530. [NA-23547]

■ తిరుపతిలో ప్రముఖుల ఇంటిలో వంట పని చేయుటకు లేడీ వంట మనిషి కావలెను. ఫుల్ టైం ఇంట్లోనే ఉండవలెను. 3 పిల్లలను చూసుకోవాలి రూం & ఫుడ్ ప్రొవైడ్ చేయబడును. ఆసక్తి గల స్త్రీలు సంప్ర: చదువుకున్న వాళ్ళకి ప్రాధాన్యత. జీ: 12,000 to 15,000. 7981595922. [T-2131]

■ నలంద CBSE స్కూల్, గాయత్రినగర్, కావలి నందు పని చేయుటకు ప్రైమరీ & హైస్కూల్ అన్ని సబ్జెక్టులకు టీచర్లు మరియు వాచ్‌మెన్లు, సెక్యూరిటీ గార్డ్స్, ఆయాలు కావలెను. మంచి జీతం, ఉచిత భోజన వసతి కల్పించబడును. వివరాలకు వెంటనే సంప్రదించండి. సెల్ : 99498 49758, 87900 27909, 91210 24992, 96181 52478. [N-1246118]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకొనబడును. ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.